*Issued—16-5-1954*

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## TUESDAY, 24th NOVEMBER 1953.

### VOLUME 1—No. 2

*CONTENTS*


| | | PAGES |
|---|---|---|
| I. | Election of Deputy Speaker .. .. | .. 53–63 |
| II. | Papers laid on the table of the House .. | .. 63- |
| III. | Governor's Address to the Legisalative Assembly | .. 64–70 |


PRINTED BY THE OFFICER-IN-CHARGE
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1954

PRICE, 6 *annas*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

**Tuesday, 24 th November 1953.**

The House met in the Assembly Chamber, Kurnool at ten of the clock, Mr. Speaker (the Hon. Sri N. Venkatramayya) in the Chair.

*[Note;—(*)* **An asterisk at the commencement of the speech indicates correction by the Member.]**

ELECTION OF DEPUTY SPEAKER:

Sri K. Krishna Rao: మనము కూడి పదినిమిషములై నను స్పీకరుగారు రానందువల్ల నేను శ్రీ మోటూరి హనుమంతరావుగారిని టెంపరరీ అధ్యక్షునిగా వుండాలని చెప్పి ప్రతిపాదిస్తున్నాను. (Laughter) 10-20 a. m.

The Hon. Sri T. Viswanatham: స్పీకరుగారు రావడానికి ఎంతసేపైనా ఆగాలి అనివుంది. పుస్తకాలు చూపిస్తే చూపించానంటారు. అందుచేత చూపించను.

Sri K. Krishna Rao: స్పీకరుగారు అరగంటలోపున రావాలని లేదు. స్పీకరు లేనప్పుడు క్రొత్తస్పీకరును ఎన్నుకోవచ్చుననే అర్థం మన రూల్సులో వుంది. అందువల్లనే శ్రీ హనుమంతరావుగార్ని టెంపరరీ స్పీకరుగా వుండాలని ప్రతిపాదిస్తున్నాను.

Sri K. Govinda Rao: నేను బలపరుస్తున్నాను.

(ఇంతలో స్పీకరుగారు వచ్చి ఆసీనులైనారు)

Mr. Speaker: ఈవేళ డిప్యూటీ స్పీకరు ఎన్నిక జరుగవలసి వుంది. శ్రీమతి కోటమ్మారెడ్డిగారు నామినేషన్ దాఖలుచేశారు. రూల్సు ప్రకారం వారు నిన్న Oath తీసుకోలేదు కాబట్టి ఇపుడు వారు సభలో వున్నట్లయితే ప్రమాణం స్వీకరించమని వారిని అడుగుతున్నాను. Is the honouable Member here? She is not here. Therefore her nomination is invalidated. The other nomirnations are–

An hon. Member :—తెలుగులో చెప్పండి.

Mr. Speaker :— కోటమ్మారెడ్డిగారి నామినేషన్ invalid అయిపోయింది. టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారు వారి nomination

ఉపసంహారించుకున్నారు. ఇంకా అమల్లోవున్న నామినేషన్లు రెండు మాత్రమే. అవి శ్రీ పసల సూర్యచంద్రరావుగారిది, శ్రీ జి. నాగభూషణం గారిది. ఒకరికన్న ఎక్కువ అభ్యర్థులు వున్నారుకాబట్టి ఇప్పుడు election జరుగవలసి వున్నది. బ్యాలట్ కాగితాలు వస్తున్నాయి. ఒక్కొక్క గౌరవనీయులైన సభ్యులు సెక్రటరీగారు పిలువగానే వచ్చి వోటు చేయమని అడుగుతున్నాను.

10-30 a. m. Mr. Speaker: బ్యాలట్ కాగితాలు ఇంగ్లీషులో తయారు చేశారు. ఇంగ్లీషు రానివారు తెలుగులో కావాలిఅని అడిగారు. తెలుగులో కావలసినవారు అడిగితే సెక్రటరీగారు ఇస్తారు.

Sri T. Nagi Reddi :— ఒక చిన్నవిషయం చెప్పాలి. నిన్న మనకు కలిగిన అనుభవం తరువాత ఇది అవసరం. పేరుకు ఎదురుగా × మార్కు పెట్టాలి. రెండవవారిపేరు శ్రీ జి. నాగభూషణంగారిది. మూడవపేరు శ్రీ పసల సూర్యచంద్రరావు గారిది. ఇంగ్లీషురానివారికి కూడా సులభంగా వుంటుంది. నేను ఇచ్చే సలహా ఇంకొకటి, ink మార్కు చేయడానికిపోతే నిన్న బ్యాలట్ కాగితం మీద blot అయింది.

Mr. Speaker :- అవును, సిరాతో గుర్తుపెడితే రెండవవైపు తగులుతుంది. కాబట్టి పెన్సిలుతోనే గుర్తుపెట్టండి.

(The Deputy Secretary to the Legislature announced that Sri G. Nagabhushanam and Sri P. Suryachandrarao were not voting. Sri H. Ramalingareddi and Srimathi Kotammareddi were absent and did not take part in voting)

Mr. Speaker: వోటు చెయ్యనివారు వున్నారు. వారు సభలో వుంటే వచ్చి వోటు చెయ్యవచ్చును. వోటింగు అయిపోయింది. ఇక tellers ను నియమించవలసి వుంటుంది. ఇద్దరి candidates తరఫున tellers పేర్లు చెప్పండి. శ్రీ K. Govinda Rao for Sri P. Suryachandra Rao, Sri P. Ranga Reddi for Sri G. Nagabhushanam. Tellers సహాయంతో వోట్లను సెక్రటరీ గారు లెక్కపెడతారు.

[The Votes were then counted]

[24 th November 1953]

Mr. Speaker :- వోట్లు లెక్కపెట్టడం అయిపోయింది. శ్రీ పసల సూర్యచంద్రరావు గారికి 76 వోట్లు వచ్చినాయి (కరతాళధ్వనులు). శ్రీ జి. నాగభూషణంగారికి 59 వోట్లు వచ్చినాయి. వోట్లు ఎక్కువగా వచ్చినందువల్ల శ్రీ పసల సూర్యచంద్రరావుగారు డిప్యూటీ స్పీకరుగా ఎన్నికైనట్లు నేను declare చేస్తున్నాను. (కరతాళధ్వనులు). I heartily congratulate the Hon'ble Mr. P. Suryachandra Rao on his election to the office of the Deputy Speaker.

An hon. Members :- తెలుగులో చెప్పండి.

Mr. Speaker :- గౌరవనీయులైన శ్రీ పసల సూర్యచంద్రరావు గారు ఈసభకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు వారికి నాహృదయ పూర్వకమైన అభివందనాలు సమర్పిస్తూ, ఇంకా ఈ సభలోని ఇతరసభ్యులు వారికి felicitations ఇవ్వదలుచుకున్నవారిని ఇవ్వమని call చేస్తున్నాను.

The hon. Sri T. Viswanatham:— అధ్యక్షా, ఈ సమయంలో ఎన్నికలో గెలిచిన శ్రీపసల సూర్యచంద్రరావుగారికి నాహృదయపూర్వకమైన అభివందనాలు అర్పిస్తున్నాను. ఆయన కుర్చీలో కూర్చునట్లయితే సభ అంతటికీ నిండుగా వుంటుంది. (నవ్వు). తెలుగు వక్తృత్వంలో ఇక్కడవున్న 140 మందిలో అందరిలో మిన్నయైన మహనీయుణ్ణి గురించి తెలియచేయడము చాలా సంతోషకరమైనసంగతి. నిన్న తమ ఎలక్షను అయినది. ఈ సభలో యావన్మంది ఏకత్వకు సంబంధంలేకుండా సమానమైనగౌరవం ఇచ్చుకుంటూ మీరు ఇచ్చే శాసనాలు మన్నిస్తూ శాసనసభా గౌరవాన్ని పెచ్చుచేయ డానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. మరోకమారు వారికి నా అభినందనాలు.

* Sri T. Nagi Reddi :—అధ్యక్షా, ఈఎన్నికలో ఎన్నికైనటువంటి శ్రీ పసల సూర్యచంద్రరావు గారికి హృదయపూర్వకమైన అభినందనాలు అందచేస్తున్నాను. సాధారణంగా మన శాసనసభలో ఉపాధ్యక్షులగురించి చెప్పుకోడం చాలాకొద్దిగానే చేస్తూవుంటాం. 1½ సంవత్సరాలకాలంలో కొద్దిగంటలుమాత్రమే సభకు అప్పుడప్పుడు ఉపాధ్యక్షుడు Speaker Chair లో వుండడం అనేది సాధారణంగా మద్రాసు ఎసెంబ్లీలో జరుగుతూ

[Sri T. Nagi Reddi] [24th November 1953

వుండే సంగతి మన మెరిగినదే ! సాధారణంగా స్పీకరుగారు ఎక్కడికైనా ఏ పనిమీదనైనా వెడితే గాని లేక సభ చాలా ఎక్కువగావున్న సమయములోగాని ఉపాధ్యక్షుని పిలిచేసమయం. కాబట్టి ఉపాధ్యక్షుని కర్తవ్యం చాలా troublesome work. మన ఉపాధ్యక్షులున్నారే ఆయన కొంచెం రసంకలిగిన మనిషి. ఆయనక్రింద House dull గా వున్నప్పుడు కొంచెం lively గా వుండడానికి వీలుఅవుతుంది. ఆయన గత శాసనసభలో చేసిన ఉపన్యాసాలు వింటూ ఆనందిస్తూవుండేవారము. కాబట్టి ఆయన్ను ఎన్నుకోడంవల్ల House కొంత lively గా వుండేఅవకాశంఏర్పడగలదని ఆశిస్తున్నాను. తిరిగి వారికి నా అభినందనాలు తెలియచేస్తున్నాను. వారు శాసనసభా కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించగలరని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

11-32 a.m. *Sri C. V. K. Rao :—అధ్యక్షా, మేముగెలిపించిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని యిప్పుడు చూడాలనికుతూహల పడుతున్నాం. వారు గెలిచిన తరువాత ఇంకా లావు అయారేమో చూడాలనిపిస్తోంది. (నవ్వు) వారికి నా అభివందనాలు.

The Hon. Sri N. Sanjeeva Reddi :—సాధారణ పరిస్థితుల్లో శ్రీమతి కోటమ్మారెడ్డిగారు ఈ ఎన్నికలో నిలబడి ఏకగ్రీవంగానో అధిక సంఖ్యాబలంతోనో గెలిచి ఉండాల్సింది. ఆమెగారు రాలేక పోవడంవల్ల ఈ ఎన్నికల్లో నిలబడిన, యోగ్యుడు రసికుడు, కళాప్రపంచంలో ముఖ్యస్థానాన్ని ఆక్రమించిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని సభవారు ఎన్నుకోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనను—

The Hon. Sri T. Viswanatham :— Next best గా

The Hon. Sri N. Sanjeeva Reddi: — ఆయనను ఎన్నుకొని సభా వ్యవహారాల్లో రసజ్ఞత, కళాత్మకమైన వాతావరణం కలిగించారు. మీరు కూడా ఆయనకు తగిన అవకాశాన్ని యిస్తూ ఆయన విధులు సక్రమంగా నిర్వహించడానికి వీలుకలిగిస్తారని ఆశిస్తున్నాను.

The Hon. Sri Gowthu Latchanna :— అధ్యక్షా, ఎన్నిక అయిన తరువాత ఎన్నికలో గెలిచినవారిని అభినందించడం అనేది సాంప్రదాయమే కాకుండా అందరి విధి అని నా అభిప్రాయం. దాని ననుసరించి ఈ ఎన్నికలో గెలిచిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని నాతరఫున కృషిక్

24 th November 1953] [The Hon. Sri Gowthu Latchanna]

లోక్‌పార్టీ తరఫున అభినందిస్తున్నాను. వారు సాహిత్యప్రపంచంలోనూ కళాప్రపంచంలోనూ చాలా పేరుపొంది ఉన్నారు. వారు తమ పేరు ప్రతిష్టలతో ఈ సభకు నూతనమైన సాహిత్య సాంప్రదాయములను ఏర్పరచి ఈ సభాగౌరవమును పెంపొందించగలరని ఆశిస్తున్నాను. వారికి తిరిగి నా ధన్యవాదములు.

* Sri T. Lakshminarayana Reddi :—అధ్యక్షా, ఉపాధ్యక్షపదవికి ఎన్నికయిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని అభినందిస్తున్నాను. శ్రీ పసల సూర్యచంద్రరావుగారివంటి అర్హతగల పెద్దమనుష్యుని ఎన్నుకోవడం సమంజసముగా నున్నది. అధ్యక్షులు లేనప్పుడు ఆ స్థానం ఆక్రమించే వుపాధ్యక్షులకు అధ్యక్షులవంటి బాధ్యతలు అన్నీ గలవు. ప్రభుత్వపక్షం ప్రతిపక్షం రెండుపక్షాలవైపు న్యాయమైన దృష్టితో తమ ధర్మం నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. శ్రీ పసల సూర్యచంద్రరావుగారికి నాయొక్కయు నా మిత్రుల యొక్కయు సంపూర్ణ సహాకారం లభిస్తుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షులు ఉపాధ్యక్షులకు తగినన్ని అవకాశాలు యిచ్చి వారికి కూడా parliamentary సమస్యలలో అనుభవం లభించేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. ఉపాధ్యక్షులు పార్టీలకు అతీతులుగాఉండి సభ్యుల హక్కుల్ని రక్షిస్తారనీ వారికి మా సహాకారం లభిస్తుందని హామీయిస్తూ విరమిస్తున్నాను.

* Sri R. Siddanna Gowd :— అధ్యక్షా, శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నందుకు నా మనఃపూర్వకమైన అభినందనలు అర్పిస్తున్నాను. వారు వుపాధ్యక్షపదవిని అలంకరించటమే కాకుండా వారి కళారాధనతో రంజింపచేస్తారని నమ్ముతూ నేను వారికి మరొకసారి ప్రజాసోషలిష్టుపార్టీ తరఫున అభినందనలు సమర్పిస్తూ విరమిస్తున్నాను.

Sri K. Krishna Rao:— అధ్యక్షా, శ్రీ పసల సూర్యచంద్రరావుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. శ్రీమతి కోటమ్మారెడ్డిగారు ఉపాధ్యక్షపదవికి నిలబడ్డం విరమించబడిన పరిస్థితుల్లో శ్రీ పసల సూర్యచంద్రరావుగారు నిలబడడం గమనీయమైనటువంటి విషయము అని నేను చెబుతున్నాను. వీరు

[Sri K. Krishna Rao] [24 th November 1953

డిప్యూటీ స్పీకరుగా ఉంటారుగనుక ఆపదవి ప్రాముఖ్యం మనవి చేస్తున్నాను. ఆపదవికి ప్రాముఖ్యం ఏమిటంటే Privileges Committee కి ఆయన ex-officio chairman; రెండోది House Committee కి ఆయన ex-officio chairman. మదరాసు లెజిస్లేటివు అసెంబ్లీలో శాసనసభ్యులకు privileges లేవు అసలు Privileges Committee అంటూ ఇక్కడ ఉన్నదని ఎవరుకూడా అనుకోలేదు. Privileges Committee కేవలం fifth wheel in the coach. అంటే కోచికి అయిదవ చక్రం అన్నమాట. Privileges రద్దుచేశారు. ఇకముందు ఈవిధంగా ఉండకూడదు. అసలు అసెంబ్లీగాని శాసనసభ్యులుగాని చాలా unwanted persons గా చూడబడుతున్నారు. ప్రజాస్వామ్యయుక్తమైన శాసనసభలో Privileges Committee శాసనసభ్యులయొక్క తద్వారా ప్రజలయొక్క హక్కులను రక్షించాలని నేను కోరుతున్నాను. కాబట్టి ఆయన శాసనసభ్యులయొక్క హక్కులు వాటిని రక్షిస్తారని, ఆయన వాటిని రక్షించవలసి ఉంటుందని చెప్పకోరుతున్నాను. కొరపాటి పట్టాభి రామయ్య అరెస్టులోగాని, ప్రగడ కోటయ్యగారి అరెస్టులో గాని శాసన సభ్యులుగా వారిహక్కులు ఎంతమాత్రం రక్షింపబడలేదు. దీన్నిబట్టి శాసన సభలయొక్క ప్రివిలేజెస్‌కు భంగంజరిగాయి. శాసనసభ్యులు వారేపార్టీకి చెందినవారైనప్పటికి వారి సామాన్య హక్కులకు భంగంరాకుండా చూడ వలసిఉంటుంది. వారిహక్కులు సామాన్యమైనవి కావు. శాసనసభ్యుల హాస్టల్‌కు చుట్టూ ఉన్నటువంటి పోలీసుకాపలాలు అదీ చూస్తే ఇది పోలీసురాజ్యమో ఏమో అర్థంకాకుండా ఉంది. శాసనసభవారి యొక్క గౌరవమర్యాదలు, హక్కులు, ఇంగ్లండులోను, అక్కడ హౌస్ ఆఫ్ కామన్సులో మెంబర్సుకు ఉన్నటువంటి హక్కులు ఏవో అవిఅన్నీ మనకు ఖచ్చితంగా ఉండాలి. అట్టిహక్కులన్నీకూడా శాసనసభ్యులందరికి పార్టీలతో నిమిత్తంలేకుండా ఉండాలి. అటువంటి హక్కుల రక్షణకోసం శ్రీ పసల సూర్యచంద్రరావుగారు పనిచేస్తారని ఆశిస్తూ నేను వారిని అభినందిస్తున్నాను.

రెండవది—హౌస్ కమిటీ అనేదానికి ఆయన ఎక్స్ అఫీషియోగా ఉంటారు. సాధారణంగా డిపెన్యూలు జైళ్ళలో అనుభవిస్తున్నటువంటి పరిస్థితులు మీకు చాలామటుకు చెప్పవలసిఉన్నది. ఈవేళ అక్కడ ఉన్నటు వంటి గదులు అవిచూస్తే సరి అక్కడ ఉండేపరిస్థితులు జ్ఞప్తికివస్తాయి.

24 th November 1953] [Sri K. Krishna Rao]

బహుశా ఆపరిస్థితులన్నీ సంజీవరెడ్డిగార్కి కూడా తెలిసేఉంటాయి. అంచేత వారుకూడా ఈ విషయంలో గమనించవలసి ఉంటుంది. అసలు ఇది జైలు రాజ్యమో జైలు ప్రభుత్వమో తెలియకుండాఉంది. అసలు వారికి ఆజైలు మెంటాలిటీస్ అన్నీ ఉండిపోయాయి. ప్రతి శాసనసభ్యునకు కొన్నికొన్ని జనరల్ నీడ్స్ ఉంటూంటాయి. ఈ విషయాలను గూర్చి చెప్పడానికి ఈ హౌస్ కమిటీ అనేది ఒకటి ఉందనీ, ఆ హౌస్ కమిటీయొక్క నిర్ణయాలు సిఫార్సులు కేవలం మరచిపోకూడదు. ప్రజలయొక్క గౌరవం శాసన సభ్యులయొక్క గౌరవంమీద ఆధారపడి ఉంటుంది. యింతకుముందు సమిష్టిరాష్ట్రంలో, House Committee చేసిన నిర్ణయాలను త్రోసి పుచ్చడంజరిగింది.

ఈ ప్రభుత్వంవారు శాసనసభయొక్క అభిప్రాయాలను చులకనగా చూస్తున్నారనేది తిరిగి ఖండితంగా చెప్పవలసిఉంటుంది. అట్లు చేసినచో మంత్రులయొక్క గౌరవానికికూడా అడ్డు తగులుతుందని చెప్తున్నాను. మంత్రులు, ఎంతవరకు శాసనసభను శాసనసభ్యులను గౌరవించుతారో దానిమీదనే వారు గవర్నమెంటు సెక్రటరీలకు కీలుబొమ్మలవడంకాని లేక వారిని అదుపాజ్ఞలలోవుంచి మంత్రివర్గ విధానాలను, ఆచరణలో పెట్టగల్గి వుండడంకాని అనేదిఆధారపడి వుంటుంది. ఈసభయొక్క సభ్యులయొక్క హక్కుల రక్షణ విషయంలో మనయొక్క స్పీకరు అసెంబ్లీ శాసనసభ్యులకు ఎంతమటుకు గౌరవంఇస్తారో చూడవలసి ఉంటుంది. మాకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేయడంలో మీరు ఫస్టు ప్రయారిటీ ఇవ్వాలని నేను చెపుతున్నాను. సామాన్య మానవుడు ప్రతివాడికి ఉండవలసిన హక్కులు మాకు ఇయ్యడం ద్వారానే ప్రజలకుకూడా అట్టి హక్కులు సంక్రమిస్తాయి. అంచేతేమంటే అన్ని ఫెసిలిటీలు ఉండాలని చెపుతున్నాను. హౌస్ కమిటీలు, శాసనసభ్యుల ఫెసిలిటీల విషయంలోను వాటి విషయంలోను శ్రీ పసల సూర్యచంద్రరావుగారు కచ్చితంగా పనిచేస్తారనిచెప్పి నాకు నమ్మకంవుంది. తరువాత వారు మద్రాసు శాసనసభలో మాట్లాడినటువంటి మాటలుచూచి మేముచాలా ఆనందించాం. తెలుగు తెలిసినటువంటి ప్రతివాడు వారు తెలుగులో మాట్లాడినటువంటి మాటలు కేవలం ముత్యాలలాగున నున్నవని అంగీకరించవలసిన విషయం. అటువంటివ్యక్తి నేడు మనకు డిప్యూటీ స్పీకరు కావడం మన అదృష్టం.

[24 th November 1953

11-45 a. m. * SRI G. NAGABHUSHANAM : Mr. Speaker, Sir, according to the conventions of Parliament I stand here just to congratulate my friend, Sri Suryachandrarao. Sir, I never dreamt that I would have to contest this seat. Because, till yesterday I had no intention of contesting for this seat. Only yesterday at 11 A.M. I was asked to file my nomination papers. Till then, I had not any idea of this. Anyhow what has happened, has happened. Srimathi Kotamma Reddi certainly deserves the place of dignity. Even in the composite State of Madras when she was not made Deputy Speaker, we were most dissatisfied. As a lady she richly deserved the post. Anyhow she has not come here on account of her illness. As ill luck would have it she is laid up with fever in Hyderabad. I do not want to say anything more at this stage. I thank once more the successful candidate and wish him every success.

Sri Vavilala Gopalakrishnayya :— ఉపాధ్యక్షా ! మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. సంజీవరెడ్డిగారు చెప్పినట్లు, ఈ ఉపాధ్యక్షపదవికి స్త్రీలు వుంటే చాలా బాగుండేదేమో. శ్రీ విశ్వనాథంగారు next best అన్నారు. అందువలన స్త్రీగా ఎట్లా వ్యవహరిస్తారు ? స్త్రీమూర్తిలో వుండే ఆ మాతృత్వాన్ని చూపి వారు కోరినట్లు స్త్రీత్వాన్ని పూర్తిచేయవలసిందే. ఆ మాతృత్వంతో పురుషసింహంగా వ్యవహరించండని కోరుతున్నాను.

రెండవది — డెప్యూటీ స్పీకర్లు. ఈ నాడు మన సెంట్రల్ పార్లమెంట్‌లో చేసే పద్ధతి చూస్తే చాలా అవకాశాలు. డిప్యూటీ స్పీకరుకు ఇవ్వడం జరుగుతోంది. డెప్యూటీ స్పీకరు అంటే స్పీకరు హాజరుకానిసమయాల్లో ఆయన స్థానంలో వ్యవహరించడంగా మాత్రమే ఉండకూడదు ? సాధారణంగాచాలామంది సమావేశాలకుహాజరుకాకుండా ఎగవేయాలని చూస్తుంటారు. ఒక్కొక్కప్పుడు అసలు రాకుండాకూడా వుండచ్చు. నేను ముఖ్యంగా చెప్పేది ప్రివిలేజెస్ విషయంలో మనకున్నటువంటివి. అయితే దాన్నిగురించి ఇప్పుడుకాదు. ఈ ప్రివిలేజెస్ విషయంలో మన డెప్యూటీ స్పీకరు తోడ్పడాలి. మనం ఇదివరకటిసంప్రదాయాలు వున్నతమైనవి అమలు జరుపుతూ మన సాంప్రదాయాలను మనం యేర్పరచాలి. ఆంధ్రరాష్ట్రం కోరుతున్నవారికి ఆదర్శప్రాయంగా మనం మన సంప్రదాయాలను తీసుకు వచ్చినప్పుడు ఆంధ్ర శాసనసభ ఆంధ్రచరిత్రకే కాకుండా యావద్భారత

24 th November 1953] [Sri Vavilala Gopalakrishnayya]

చరిత్రకే ఒక నిజమైన ప్రతిబింబంకాగలదు. డెప్యూటీ స్పీకరు అందుకు కృషిచేస్తారని, స్పీకరు, డెప్యూటీ స్పీకరు ఇద్దరూకూడా కలిసి శాసన సభ్యులయొక్క హక్కుల రక్షణకు తోడ్పడతారని అందుకు హామీగా మీరు వుండగలందులకు కోరుతున్నాను.

Sri Rokkam Lakshminarasimham Dora :- అధ్యక్షా! నా తరఫున, మా పార్టీతరఫున శ్రీ సూర్యచంద్రరావు గారికి నా అభినంద నలు అర్పిస్తున్నాను. ఆయన సహజ సద్గుణ సంపన్నుడు, సౌశీల్యము గల వాడు. ఆయన ఈ సభకు ఉపాధ్యక్షులుగా ఆపదవికి ఒకక్రొత్త అలంకా రము పెట్టగలరని నా అభిప్రాయం. వారు ఎన్నికలో జయము పొంది, ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడడంలో నొక విశేషమున్నది. ప్రభుత్వ పక్షమునుండి విడివడి వచ్చిన అభ్యర్థిని ప్రతిపక్షమువారు బలపరచి నెగ్గించి ప్రభుత్వపక్షమునకు సహాకరించినారు. ఇదేవిధంగా మున్ముందు కూడా ప్రభుత్వానికి ప్రతిపక్షమువారిట్లు సహాకారము చేయుచుందురుగాక. మరొకసారి నా శుభాకాంక్షలను శ్రీ సూర్యచంద్రరావుగారికి తెలియజేస్తూ ఇంతటితో నేను ముగిస్తున్నాను.

* Sri Swarna Vemiah :—అధ్యక్షా! ఇప్పుడు వుపాధ్యక్షులుగా ఎన్నికైన పసల సూర్యచంద్రరావుగారు మన శాసనసభకు — మద్రా సులో చూచినట్లయితే మామూలుగా రాత్రి పగలుకూడా మన శాసన సభాసమావేశములు జరిగాయి. అదే విధంగా ఇక్కడకూడా జరుగుతా యని భావించవచ్చు. దానికిగాను పగటికాలంలో సూర్యుడుగానూ, రాత్రి చంద్రుడుగానూ వుండి మనహక్కులు కాపాడి తమ బాధ్యతలు నెరవేరుస్తా నని నమ్ముచున్నాను. వారికి నా తరఫున షెడ్యూల్డుజాతుల తరఫున అభి వందనలు తెలియజేస్తున్నాను.

Sri Pragada Kotiah:—ఈ సభకు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పసల సూర్యచంద్రరావు గార్కి నా గాఢమైన అభినందనలు తెలియ జేస్తున్నాను. సభలో ఏపరిస్థితులవల్లగాని, మొత్తంమీద ఈ శాసన సభలోయున్న అత్యధికుల ఆదరణాభిమానాలు సంపాదించి, ఉపాధ్యక్ష పదవి నలంకరించిన సూర్యచంద్రరావుగారు, తనకు ఓటుచేసినవారిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా, యావత్సభలోయున్న శాసనసభ్యుల హక్కులను కాపాడడానికి తమకు సహజంగా చాలా కొద్ది అవకాశాలే

[Sri Pragada Kotiah] [24 th Noveber 1953]

లభించుతాయి---అటువంటికాలంలో శాసనసభ్యుల హక్కులుకాపాడుటకు ఆయన పూర్తిగా కృషిచేస్తారని, ఆయనవల్ల మన అధ్యక్షులుగాయున్న వెంకటరామయ్యగార్కి ఆయనవిధుల నిర్వహణలో సహకార, సహాయములు లబింపగలవని ఆసిస్తున్నాను.

Sri P. Suryachandra Rao :— గౌరవనీయులగు సోదర శాసనసభ్యులు నాకు ఈ అభినందనలు సమర్పించడంలో మిత్రులు నన్ను ఏదో కళావంతుడననీ, వక్తృత్వములో చాలా సహజ పాండితీగరిమ యున్నదనీ, కొందరు నేను ఏదో అభినయపూర్వకంగా సభను రంజింప జేయగలననీ, అదేవిధంగా అనేకమైనటువంటి విశేషణములు క్రోడీకరించి అభినందనలు నాకు అందజేశారు. ఒకటిమాత్రం నేను సోదర సభ్యులకు నమ్మకం కల్గించగలనని అభిప్రాయపడుతున్నాను. ఏమంటే ఏ ఆవేశసమయంలో కూడా dance మాత్రంచేయను. (నవ్వు). శాసనసభా సాంప్రదాయాలను పురస్కరించుకొనే నా ఈ ఉపఅధ్యక్ష ఎన్నికైన ఈపదవిలో---ఉప అంటే పైన అనేఅర్థంకూడా ఉన్నది. పార్టీరాజకీయాలన్నిటికి పైనఉన్నాననేటువటుంటి విషయంకూడా మనస్సులో పెట్టుకొనిమాత్రం వాటినిపాటిస్తానని మిమ్ములను నమ్మించగలనని అనుకుంటున్నాను. మిత్రులు చాలామంది ఉపాధ్యక్షునికి ఏవేవో గురుతరమైన బాధ్యతలున్నాయని చెప్పారు. లోగడ నా అనుభవాన్ని పురస్కరించుకొని ఇన్ని గురుతరమైన బాధ్యతలున్నవని నే ననుకోలేదు. (నవ్వు) ఎందుచేతనంటే అప్పుడునాకు ఈ రాజకీయ పరిజ్ఞానం, ఇప్పుడున్నంత అనుభవంలేదు. ఎప్పుడూ ఏ ఒక స్త్రీయో ఈపదవిలో యుండుటవల్ల—అటువంటి స్త్రీలనే ఈ పదవికి జొప్పించవలయుననే కాంక్ష ప్రభుత్వపక్షానికే వుండటంవల్ల---అంత పురుష సింహాలుగా వ్యవహరించగల అగత్యం, సామర్థ్యం దీనికి వుండాలని నేను భ్రమించలేదు. కులతత్వంతో, వర్గకాంక్షలతో కూడిన సమర్థతతో కాకుండా ఏదో సాత్విక లక్షణములను సంతృప్తపరచివ్యక్తపరచే సిల్కుచీరల్చి వేసుకుని ఈ సభావేదికమీద కూర్చోవాలనే కాంక్షగాని, గురుతరమైన, అగమ్యమైనబాధ్యత ఇందులో యున్నదని నేను అనుకోలేదు. మీ రందరు చెబుతూయుంటే ఖంగారుగా యుంది. (నవ్వు)కూడా. ఏది ఎట్లాయున్నప్పటికి ఒకబాధ్యతను సాంప్రదాయసిద్ధంగా చేజిక్కించుకొని నిర్వహించవలసిన బాధ్యతను బుద్ధిమంతులు, యోధానయోధులు, లక్షలాది ప్రజలచేత ఎన్నికోబడి ఈ సభనలంకరించుచున్న ధీమంతులున్న ఎన్నుకున్నారంటే

24 th November 1953] [Sri P. Surychandra Rao]

దానిని నిర్వహించే బాధ్యత కలదనిగాని, నిర్వహింపగలిగేసామర్థ్యం సంపాదించుకొనే కాంక్ష, నిర్వహించగల నమ్మకంతోవుంటాననే విషయంలో సంశయంవుండదు. తప్పకుండా నిర్వహిస్తాను. ఆ అపనమ్మకంమాత్రం మీకు వుండకూడదని, వుంచుకోవద్దని, ఒకవేళ అటువంటి అపనమ్మకం మీ మనస్సులోయున్నా వుంచుకోవద్దనీ ఇంకొకపర్యాయం మనవిచేస్తున్నాను. ఇంకొకవిచారంకూడా వున్నది. ఆ విషయమైకొంచెం humiliationకూడా feel అవుతున్నాను. ప్రభుత్వపక్షంచే సూచింపబడిన సోదరీమణి ఈవేళ సభకువచ్చి ప్రమాణస్వీకారం చేసియుంటే ఈ బాధ్యత ఈ అభినందనాలు నాకు తప్పియుండేవి అనే విషయం గుర్తించాను. (నవ్వు, కరతాళధ్వనులు) బహుశా తప్పకపోవునేమోకూడా చెప్పలేను (నవ్వు, కరతాళధ్వనులు) ఏది ఎట్లైనా ఆడవారికివుండే ఆకర్షణ నాలోలేకపోయినా; అవసరమైతే నేను ఆడదానివలె వేషం వేసుకుంటాను. (నవ్వు) నా చిన్నతనంలో నాటకరంగం మీద నటించిన అలవాటు మరవలేదు. (నవ్వు, కరతాళధ్వనులు) నేను కేవలం ఆడదానివలె వుండవలెనంటే ఆ మాతృత్వ సాంప్రదాయ మాధుర్యమును కూడా పాటిస్తాను. నన్ను ఉపాధ్యక్షు పదవికి ఎన్నుకొన్నందుకు వివిధ పక్షాల సభ్యులకు మరొకపరి నాకృతజ్ఞతా నమస్కృతులు.

The House then adjourned to meet again at 10 A. M. on Thursday, the 26th November. 1953.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

ORDINANCE - *The Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953, (Madras Ordinance No. 1 of 1953).

* Laid on the table of the House on 23—11—1953 under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution.

G. V. CHOWDARY,
*Secretary to the Assembly.*

# APPENDIX

SPECIAL ADDRESS BY THE GOVERNOR, HIS EXCELLENCY SHRI CHANDULAL MADHAVLAL TRIVEDI, UNDER ARTICLE 176 (1) OF THE CONSTITUTION OF INDIA TO THE MEMBERS OF THE ANDHRA LEGISLATIVE ASSEMBLY AT THE ASSEMBLY CHAMBER, KURNOOL, at 5 P.M. on TUESDAY 24th NOVEMBER 1953.

Tuesday, 24th November 1953.

## HIS EXCELLENCY THE GOVERNOR'S ADDRESS.

His Excellency on arrival was received at the entrance to the Legislative Assembly Building by the Speaker (the Hon. Sri N. Venkatramaiah), the Deputy Speaker (Sri P. Suryachandra Rao) and the Secretary to the State Legislature.

His Excellency and the Speaker were led in a procession by the Military Secretary to the Governor and the Secretary to the Legislature and conducted to the dais.

The arrival of His Excellency the Governor was announced by the Deputy Secretary to the Members who stood up as His Excellency entered the Chamber. The Mem bers sat down after the Governor took his seat on the dais. The Hon. Speaker sat on the left side of His Excellency.

His Excellency then delivered the following Address:—

*Hon'ble Members of the Legislative Assembly,*

This is the first session of the Legislative Assembly of our new State as constituted in accordance with the Constitution of the Republic of India and the Andhra State Act, 1953 and I congratulate you heartily on being members of this historic Assembly. On this auspicious occasion, I also extend to you cordial welcome and warm good wishes. After about forty years of strenuous endeavour, culminating in the supreme self-sacrifice of the late lamented Sri Potti Sree Ramulu you have achieved the Andhra State and it was inaugurated on 1st October 1953, by our beloved

24 th November 1953]

Prime Minister amidst unprecedented enthusiasm, with a most distinguished company of visitors present at its inception. I consider it a great privilege to be called upon to serve Andhra as its first Governor and I am fully confident that together we will march forward to make the infant State the complete success it is bound to be, thus justifying the hopes of its supporters and falsifying the forebodings of gloomy prophets.

2. My Government assumed office on 1st October 1953 and though we are all rapidly settling down my address cannot be as comprehensive as it would have been, had we not begun all anew but there will be opportunities very soon to go into greater detail at the time of discussion of the budgets.

3. It is a most happy augury that on the advent of our new State seasonal conditions have been propitious almost throughout the State. The prospects of a good harvest were, however, to an extent marred by the unprecedented floods in the Godavari river and excessive rains in some districts. Happily, loss of life had not occurred on any large scale. Compassionate gratuity was granted to surviving dependents of those victims who unfortunately lost their lives in the floods. Hut-dwellers were granted monetary relief to enable them to rebuild their huts. Loans have been granted to the middle class families to reconstruct their houses damaged by the floods. Relief is being granted by sanctioning takkavi loans for purchase of seed and manure and remission of land revenue will be granted wherever necessary. Financial assistance was also extended to fishermen and handloom weavers who lost their equipment. Flood banks, irrigation channels and highways which were damaged or disrupted have been repaired. The situation in both the East and West Godavari districts has come more or less to normal, but the rehabilitation work is being continued, wherever necessary. Several non-official organizations participated in relief and rehabilitation work. To their ungruding services must be attributed in no small measure the speedy relief of the distress caused in the flood areas, and I take this opportunity of expressing our deep appreciation of their invaluable services. In many areas the people themselves by their own efforts prevented greater damage and such example of self-help cannot go unnoticed.

and unhonoured. We admire also several acts of unreported heroism and great fortitude shown by the victims of this flood damage.

4. In pursuance of the all-India policy for increasing food production, my Government have been implementing the various intensive cultivation schemes in the State with the co-operation and assistance of the Government of India.

With its resources yet only partially exploited and utilized, the Andhra State even now occupies an important place in the food economy of our country. The change-over from its position as part of a deficit State to a surplus State has entailed obligations on the one hand of making available our surplus for the use of the deficit States and on the other hand of ensuring to our farmers greater freedom of movement and trade in rice and to our consumers adequate supplies at reasonable prices. My Government have accordingly formulated proposals for a new Food policy and the proposals are under consideration of the Government of India.

5. Following the division of the Composite State a tentative break up of the Five-Year-Plan for the Andhra area had been prepared. This is of the order of about Rs. 51 crores out of a total of about 140 crores for the Composite Madras State. The Government are now engaged in a re-examination of the plan in the light of the needs and resources of the new State and expect to finalize the plan for Andhra shortly in consultation with the Planning Commission.

It is very essential to have a proper geophysical survey of the Andhra area in order to assess accurately its mineral resources. This matter has been taken up with the Government of India, and it is hoped that concrete steps will follow.

My Government are much concerned over the continued distress amongst handloom weavers. They have strongly supported the suggestion that bordered dhoties also should be completely reserved for handlooms as the restriction of production of dhoties by mills to 60 per cent of their average

24 th November 1953]

production in 1951–52 has not brought appreciable relief to the handloom industry and they have also addressed the Government of India to reduce the price of yarn supplied to handloom weavers to the level of that supplied to Composite Mills. They have ordered the opening or continuance of gruel centres in places where there are concentrations of weavers in distress. Steps are being taken to obtain Andhra's share in the Cess Fund amount of Rs. 125 lakhs allocated to the Composite Madras State, and the share will be utilized urgently on measures calculated to benefit this ancient industry. No efforts will be spared by my Government to do everything that lies in their power to help the weavers and their industry.

6. Irrigation and Power projects enjoy the highest priority in the State sector of the Five-Year Plan with a provision of Rs. 2,716 lakhs against a total of Rs. 5,134 lakhs for all development schemes in our State.

My Government have addressed the Planning Commission for the inclusion in Five-Year-Plan not only of several big projects but also of various medium and small-scale projects in our State, so that prosperity may become broad-based. Improvements to the Godavari Flood Bank and the Krishna Regulator scheme which are for maintaining existing works in proper repair and ensuring the continuous production of foodstuffs in the Godavari and Krishna Deltas will be taken up as soon as the approval of Government of India is obtained. Meanwhile my Government are taking all steps to assemble the necessary plant and material.

7. The development of the minor ports of this State shall receive the attention of my Government in order to conserve and promote local industry and commerce.

8. The provision for Electricity Schemes in the Five-year Plan of this State is Rs. 1,720 lakhs as against a total provision of Rs. 5,137 lakhs.

The Machkund Hydro-Electric Scheme is expected to go into operation by the middle of 1955 and bring in Hydro-Electric power to the extent of 24,000 K. W. for the Andhra State.

The Tungabhadra Hydro- Electric Scheme is a subsidiary part of the main irrigation project. This scheme comprisse power development at two places. The agencies that were

[24 th November 1953

executing the works up to 30th September 1953 were the Madras and Hyderabad Governments. Since 1st October 1953 the project has come under the control of the Tungabhadra Board. My Government willl endeavour to see that this scheme also makes as rapid progress as possible.

9. The Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953, was promulgated by the Governor of the Composite Madras State with the assent of the President of India. Though it came into force in the municipalities of Kurnool and Nandyal on the 1st September 1953 it has not so far been used and is therefore being allowed to lapse.

The Madras Preservation of Private Forests Act, 1949, as amended by the Amendment Act, 1951, will remain in force up to and inclusive of 2nd December 1953. As some more Estates have to be taken over by the Government, my Government are introducing a Bill during the present session to extend the provisions of this Act by another year from 2nd December 1953.

A Bill will be introduced during this session to place on a permanent statutory basis the division of the three apex co-operative institutions of the Composite Madras State, the Madras State Co-operative Bank, the State Land Mortgage Bank and the State Handloom Weavers' Co-operative Society.

As it was doubted whether the Madras Payment of Salaries and Removal of Disqualifications Act, 1951, could be adapted, an Ordinance was issued with provisions similar to those in the said Act. It is proposed to replace the Ordinance (Andhra Ordinance No. 1 of 1953) by an Act of the Legislature. A Bill will be introduced to this effect in the present session.

Under section 54 of the Andhra State Act, 1953, my Government have power to adapt all laws in force in the Composite State of Madras immediately before the 1st October 1953 and falling within the State and Concurrence Lists, for the purpose of facilitating their application in relation to the State of Andhra. In pursuance of this provision, the Andhra Adaptation of Laws Order, 1953, containing the general adaptations of those laws and the special adaptations of Madras Acts up to the end of the year 1918 has been issued. The examination of the remaining laws is under the consideration of the Government.

24th November 1953]

10. In pursuance of the policy of seperation of the Judiciary from the Executive my Government have decided to extend the scheme to one more district for the present.

11. Hon. Members, I myself have recently toured the flood-affected areas and am gradually touring other areas of the State to acquaint myself first-hand with local conditions. During my tours I noticed tremendous enthusiasm and affection for our new State. I noticed also a great urge among the people for improvement in all directions, social, cultural, economic and other. The spirit of self-help and a keen desire for public service were also in evidence. This is a happy augury for the future, and it only remains for us all to harness all this enthusiasm, all this affection and all these good forces for constructive endeavour aimed at promoting the well-being of all our people.

12. Hon'ble Members are aware of the conditions under which we had to migrate from Madras to Kurnool and the brief period in which we had to make the necessary arrangements for the reception of several offices and hundreds of officers in the new Capital. It is only fitting that I should acknowledge today the laborious work and untiring devotion of all our officers in creating working conditions in Kurnool and enabling the Government to function. Leaving behind several offices in Madras is undoubtedly a handicap in co-ordinating the business of Government, but my Government are considering how best and how soon this hiatus can be bridged.

13. I am happy to announce that my Government have decided to move a resolution recommending to the President of India the establishment of a separate High Court for the State of Andhra to take effect from after the summer recess of 1954.

14. Hon. Members of the Legislative Assembly I have done. I would like to take this opportunity of extending my felicitations to the Speaker on his election to the high office. I am sure your debates and discussions in this and future sittings will be conducted in the highest traditions of Parliamentary work and inspired by devotion to the new State. In the great tasks that lie ahead of us, let us all work with single-minded devotion for the attainment of all those objectives we have had in view during the past few

decades, make the people of this State happier and more prosperous, thus showing to the rest of India and the world outside how a noble people inspired by great ideals can be an example to others.

*Jai Hind.*

His Excellency then left the Chamber accompanied by the Speaker, all the members standing.

The Members of the Assembly then dispersed.

*Issued—16-5-1954*

# ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

## TUESDAY, 24th NOVEMBER 1953.

### VOLUME 1—No. 2

*CONTENTS*


| | | PAGES |
|---|---|---|
| I. | Election of Deputy Speaker .. .. | .. 53–63 |
| II. | Papers laid on the table of the House .. | .. 63- |
| III. | Governor's Address to the Legisalative Assembly | .. 64–70 |


PRINTED BY THE OFFICER-IN-CHARGE
ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1954

PRICE, 6 *annas*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

**Tuesday, 24th November 1953.**

The House met in the Assembly Chamber, Kurnool at ten of the clock, Mr. Speaker (the Hon. Sri N. Venkatramayya) in the Chair.

*[Note;—(*)* **An asterisk at the commencement of the speech indicates correction by the Member.]**

ELECTION OF DEPUTY SPEAKER:

Sri K. Krishna Rao: మనము కూడి పదినిమిషములైనను స్పీకరుగారు రానందువల్ల నేను శ్రీ మోటూరి హనుమంతరావుగారిని టెంపరరీ అధ్యక్షునిగా వుండాలని చెప్పి ప్రతిపాదిస్తున్నాను. (Laughter) 10-20 a. m.

The Hon. Sri T. Viswanatham: స్పీకరుగారు రావడానికి ఎంతసేపైనా ఆగాలి అనివుంది. పుస్తకాలు చూపిస్తే చూపించానంటారు. అందుచేత చూపించను.

Sri K. Krishna Rao: స్పీకరుగారు అరగంటలోపున రావాలని లేదు. స్పీకరు లేనప్పుడు క్రొత్తస్పీకరును ఎన్నుకోవచ్చుననే అర్థం మన రూల్సులో వుంది. అందువల్లనే శ్రీ హనుమంతరావుగార్లు టెంపరరీ స్పీకరుగా వుండాలని ప్రతిపాదిస్తున్నాను.

Sri K. Govinda Rao: నేను బలపరుస్తున్నాను.

(ఇంతలో స్పీకరుగారు వచ్చి ఆసీనులైనారు)

Mr. Speaker: ఈవేళ డిప్యూటీ స్పీకరు ఎన్నిక జరుగవలసి వుంది. శ్రీమతి కోటమ్మారెడ్డిగారు నామినేషన్ దాఖలుచేశారు. రూల్సు ప్రకారం వారు నిన్న Oath తీసుకోలేదు కాబట్టి ఇపుడు వారు సభలో వున్నట్లయితే ప్రమాణం స్వీకరించమని వారిని అడుగుతున్నాను. Is the honouable Member here? She is not here. Therefore her nomination is invalidated. The other nomirnations are–

An hon. Member:—తెలుగులో చెప్పండి.

Mr. Speaker:— కోటమ్మారెడ్డిగారి నామినేషన్ invalid అయిపోయింది. టి. లక్ష్మీనారాయణ రెడ్డిగారు వారి nomination

ఉపసంహరించుకున్నారు. ఇంకా అమల్లోవున్న నామినేషన్లు రెండు మాత్రమే. అవి శ్రీ పసల సూర్యచంద్రరావుగారిది, శ్రీ జి. నాగభూషణం గారిది. ఒకరికన్న ఎక్కువ అభ్యర్థులు వున్నారుకాబట్టి ఇప్పుడు election జరుగవలసి వున్నది. బ్యాలట్ కాగితాలు వస్తున్నాయి. ఒక్కొక్క గౌరవనీయులైన సభ్యులు సెక్రటరీగారు పిలువగానే వచ్చి వోటు చేయమని అడుగుతున్నాను.

10-30 a. m. Mr. Speaker: బ్యాలట్ కాగితాలు ఇంగ్లీషులో తయారు చేశారు. ఇంగ్లీషు రానివారు తెలుగులో కావాలిఅని అడిగారు. తెలుగులో కావలసినవారు అడిగితే సెక్రటరీగారు ఇస్తారు.

Sri T. Nagi Reddi :— ఒక చిన్నవిషయం చెప్పాలి. నిన్న మనకు కలిగిన అనుభవం తరువాత ఇది అవసరం. పేరుకు ఎదురుగా × మార్కు పెట్టాలి. రెండవవారిపేరు శ్రీ జి. నాగభూషణంగారిది. మూడవపేరు శ్రీ పసల సూర్యచంద్రరావు గారిది. ఇంగ్లీషురానివారికి కూడా సులభంగా వుంటుంది. నేను ఇచ్చే సలహా ఇంకొకటి, ink మార్కు చేయడానికిపోతే నిన్న బ్యాలట్ కాగితం మీద blot అయింది.

Mr. Speaker :- అవును, సిరాతో గుర్తుపెడితే రెండవవైపు తగులుతుంది. కాబట్టి పెన్సిలుతోనే గుర్తుపెట్టండి.

(The Deputy Secretary to the Legislature announced that Sri G. Nagabhushanam and Sri P. Suryachandrarao were not voting. Sri H. Ramalingareddi and Srimathi Kotammareddi were absent and did not take part in voting)

Mr. Speaker: వోటు చెయ్యనివారు వున్నారు. వారు సభలో వుంటే వచ్చి వోటు చెయ్యవచ్చును. వోటింగు అయిపోయింది. ఇక tellers ను నియమించవలసి వుంటుంది. ఇద్దరి candidates తరఫున tellers పేర్లు చెప్పండి. శ్రీ K. Govinda Rao for Sri P. Suryachandra Rao, Sri P. Ranga Reddi for Sri G. Nagabhushanam. Tellers సహాయంతో వోట్లను సెక్రటరీ గారు లెక్కపెడతారు.

[The Votes were then counted]

[24 th November 1953]

**Mr. Speaker** :- వోట్లు లెక్కపెట్టడం అయిపోయింది. శ్రీ పసల సూర్యచంద్రరావు గారికి 76 వోట్లు వచ్చినాయి (కరతాళధ్వనులు). శ్రీ జి. నాగభూషణంగారికి 59 వోట్లు వచ్చినాయి. వోట్లు ఎక్కువగా వచ్చినందువల్ల శ్రీ పసల సూర్యచంద్రరావుగారు డెప్యూటీ స్పీకరుగా ఎన్నికైనట్లు నేను declare చేస్తున్నాను. (కరతాళధ్వనులు). I heartily congratulate the Hon'ble Mr. P. Suryachandra Rao on his election to the office of the Deputy Speaker.

**An hon. Members** :- తెలుగులో చెప్పండి.

**Mr. Speaker** :- గౌరవనీయులైన శ్రీ పసల సూర్యచంద్రరావు గారు ఈసభకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు వారికి నాహృదయ పూర్వకమైన అభివందనాలు సమర్పిస్తూ, ఇంకా ఈ సభలోని ఇతరసభ్యులు వారికి felicitations ఇవ్వదలుచుకున్నవారిని ఇవ్వమని call చేస్తున్నాను.

**The hon. Sri T. Viswanatham**:— అధ్యక్షా, ఈ సమయంలో ఎన్నికలో గెలిచిన శ్రీపసల సూర్యచంద్రరావుగారికి నాహృదయపూర్వకమైన అభివందనాలు అర్పిస్తున్నాను. ఆయన కుర్చీలో కూర్చునట్లయితే సభ అంతటికీ నిండుగా వుంటుంది. (నవ్వు). తెలుగు వక్తృత్వంలో ఇక్కడవున్న 140 మందిలో అందరిలో మిన్నయైన మహానీయుణ్ణి గురించి తెలియచేయడము చాలా సంతోషకరమైనసంగతి. నిన్న తమ ఎలక్షను అయినది. ఈ సభలో యావన్మంది ఏకత్వ్యకు సంబంధంలేకుండా సమానమైనగౌరవం ఇచ్చుకుంటూ మీరు ఇచ్చే శాసనాలు మన్నిస్తూ శాసనసభా గౌరవాన్ని పెచ్చుచేయడానికి సిద్ధంగా వున్నామని మనవిచేస్తున్నాను. మరోకమారు వారికి నా అభినందనాలు.

* **Sri T. Nagi Reddi** :—అధ్యక్షా, ఈఎన్నికలో ఎన్నికైనటువంటి శ్రీ పసల సూర్యచంద్రరావు గారికి హృదయపూర్వకమైన అభినందనాలు అందచేస్తున్నాను. సాధారణంగా మన శాసనసభలో ఉపాధ్యక్షులగురించి చెప్పుకోడం చాలాకొద్దిగానే చేస్తూవుంటాం. 1½ సంవత్సరాలకాలంలో కొద్దిగంటలుమాత్రమే సభకు అప్పుడప్పుడు ఉపాధ్యక్షుడు Speaker Chair లో వుండడం అనేది సాధారణంగా మద్రాసు ఎసెంబ్లీలో జరుగుతూ

[Sri T. Nagi Reddi] [24th November 1953

వుండే సంగతి మన మెరిగినదే ! సాధారణంగా స్పీకరుగారు ఎక్కడికైనా
ఏ పనిమీదనైనా వెడితే గాని లేక సభ చాలా ఎక్కువగావున్న సమయ
ములోగాని ఉపాధ్యక్షుని పిలిచేసమయం. కాబట్టి ఉపాధ్యక్షుని కర్తవ్యం
చాలా troublesome work. మన ఉపాధ్యక్షులున్నారే ఆయన కొంచెం
రసంకలిగిన మనిషి. ఆయనక్రింద House dull గా వున్నప్పుడు కొంచెం
lively గా వుండడానికి వీలుఅవుతుంది. ఆయన గత శాసనసభలో చేసిన
ఉపన్యాసాలు వింటూ ఆనందిస్తూవుండేవారము. కాబట్టి ఆయన్ను ఎన్ను
కోడంవల్ల House కొంత lively గా వుండేఅ వకాశంఏర్పడగలదని ఆశిస్తు
న్నాను. తిరిగి వారికి నా అభినందనాలు తెలియచేస్తున్నాను. వారు శాసన
సభా కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించగలరని ఆశిస్తూ నేను విర
మిస్తున్నాను.

11-32 a.m. *Sri C. V. K. Rao :—అధ్యక్షా, మేముగెలిపించిన శ్రీ పసల సూర్య
చంద్రరావుగారిని యిపుడు చూడాలనికుతూహల పడుతున్నాం. వారు గెలి
చిన తరువాత ఇంకా లావు అయారేమో చూడాలనిపిస్తోంది. (నవ్వు)
వారికి నా అభివందనాలు.

The Hon. Sri N. Sanjeeva Reddi :—సాధారణ పరిస్థితుల్లో
శ్రీమతి కోటమ్మారెడ్డిగారు ఈ ఎన్నికలో నిలబడి ఏకగ్రీవంగానో అధిక
సంఖ్యాబలంతోనో గెలిచి ఉండాల్సింది. ఆమెగారు రాలేక పోవడంవల్ల ఈ
ఎన్నికల్లో నిలబడిన, యోగ్యుడు రసికుడు, కళాప్రపంచంలో ముఖ్యస్థా
నాన్ని ఆక్రమించిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని సభవారు ఎన్ను
కోవడంలో ఆశ్చర్యం ఏమీలేదు. ఇటువంటి పరిస్థితుల్లో ఆయనను—

The Hon. Sri T. Viswanatham :— Next best గా

The Hon. Sri N. Sanjeeva Reddi: — ఆయనను ఎన్నుకొని సభా
వ్యవహారాల్లో రసజ్ఞత, కళాత్మకమైన వాతావరణం కలిగించారు. మీరు
కూడా ఆయనకు తగిన అవకాశాన్ని యిస్తూ ఆయన విధులు సక్రమంగా
నిర్వహించడానికి వీలుకలిగిస్తారని ఆశిస్తున్నాను.

The Hon. Sri Gowthu Latchanna :— అధ్యక్షా, ఎన్నిక
అయిన తరువాత ఎన్నికలో గెలిచినవారిని అభినందించడం అనేది సాంప్ర
దాయమే కాకుండా అందరి విధి అని నా అభిప్రాయం. దాని ననుసరించి
ఈ ఎన్నికలో గెలిచిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని నాతరఫున కృషిక్

24 th November 1953] [The Hon. Sri Gowthu Latchanna]

లోక్ పార్టీ తరఫున అభినందిస్తున్నాను. వారు సాహిత్యప్రపంచంలోనూ కళాప్రపంచంలోనూ చాలా పేరుపొంది ఉన్నారు. వారు తమ పేరు ప్రతిష్టలతో ఈ సభకు నూతనమైన సాహిత్య సాంప్రదాయములను ఏర్పరచి ఈ సభాగౌరవమును పెంపొందించగలరని ఆశిస్తున్నాను. వారికి తిరిగి నా ధన్యవాదములు.

* Sri T. Lakshminarayana Reddi :—అధ్యక్షా, ఉపాధ్యక్షపదవికి ఎన్నికయిన శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని అభినందిస్తున్నాను. శ్రీ పసల సూర్యచంద్రరావుగారివంటి అర్హతగల పెద్దమనుష్యుని ఎన్నుకోనడం సమంజసముగా నున్నది. అధ్యక్షులు లేనప్పుడు ఆ స్థానం ఆక్రమించే వుపాధ్యక్షులకు అధ్యక్షులవంటి బాధ్యతలు అన్నీ గలవు. ప్రభుత్వపక్షం ప్రతిపక్షం రెండుపక్షాలవైపు న్యాయమైన దృష్టితో తమ ధర్మం నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాను. శ్రీ పసల సూర్యచంద్రరావుగారికి నాయొక్కయు నా మిత్రుల యొక్కయు సంపూర్ణ సహకారం లభిస్తుందని మనవిచేస్తున్నాను. అధ్యక్షులు ఉపాధ్యక్షులకు తగినన్ని అవకాశాలు యిచ్చి వారికి కూడా parliamentary సమస్యలలో అనుభవం లభించేటట్లు చేస్తారని ఆశిస్తున్నాను. ఉపాధ్యక్షులు పార్టీలకు అతీతులుగాఉండి సభ్యుల హక్కుల్ని రక్షిస్తారనీ వారికి మా సహకారం లభిస్తుందని హామీయిస్తూ విరమిస్తున్నాను.

* Sri R. Siddanna Gowd :— అధ్యక్షా, శ్రీ పసల సూర్యచంద్రరావుగారిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకొన్నందుకు నా మనఃపూర్వకమైన అభినందనలు అర్పిస్తున్నాను. వారు వుపాధ్యక్షపదవిని అలంకరించటమే కాకుండా వారి కళారాధనతో రంజింపచేస్తారని నమ్ముతూ నేను వారికి మరొకసారి ప్రజాసోషలిష్టుపార్టీ తరఫున అభినందనలు సమర్పిస్తూ విరమిస్తున్నాను.

Sri K. Krishna Rao:— అధ్యక్షా, శ్రీ పసల సూర్యచంద్రరావుగారు ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. శ్రీమతి కోటమ్మా రెడ్డిగారు ఉపాధ్యక్షపదవికి నిలబడ్డం విరమించబడిన పరిస్థితుల్లో శ్రీ పసల సూర్యచంద్రరావుగారు నిలబడడం గమనీయమైనటువంటి విషయము అని నేను చెబుతున్నాను. వీరు

[Sri K. Krishna Rao] [24 th November 1953

డిప్యూటీ స్పీకరుగా ఉంటారుగనుక ఆపదవి ప్రాముఖ్యం మనవి చేస్తున్నాను. ఆపదవికి ప్రాముఖ్యం ఏమిటంటే Privileges Committee కి ఆయన ex-officio chairman; రెండోది House Committee కి ఆయన ex-officio chairman. మదరాసు లెజిస్లేటివు అసెంబ్లీలో శాసనసభ్యులకు privileges లేవు అసలు Privileges Committee అంటూ ఇక్కడ ఉన్నదని ఎవరుకూడా అనుకోలేదు. Privileges Committee కేవలం fifth wheel in the coach. అంటే కోచికి అయిదవ చక్రం అన్నమాట. Privileges రద్దుచేశారు. ఇకముందు ఈవిధంగా ఉండకూడదు. అసలు అసెంబ్లీగాని శాసనసభ్యులుగాని చాలా unwanted persons గా చూడబడుతున్నారు. ప్రజాస్వామ్యయుక్తమైన శాసనసభలో Privileges Committee శాసనసభ్యులయొక్క తద్వారా ప్రజలయొక్క హక్కులను రక్షించాలని నేను కోరుతున్నాను. కాబట్టి ఆయన శాసనసభ్యులయొక్క హక్కులు వాటిని రక్షిస్తారని, ఆయన వాటిని రక్షించవలసి ఉంటుందని చెప్పకోరుతున్నాను. కోరపాటి పట్టాభి రామయ్య అరెస్టులోగాని, ప్రగడ కోటయ్యగారి అరెస్టులో గాని శాసన సభ్యులుగా వారిహక్కులు ఎంతమాత్రం రక్షింపబడలేదు. దీన్నిబట్టి శాసన సభలయొక్క ప్రివిలేజెస్‌కు భంగంజరిగాయి. శాసనసభ్యులు వారేపార్టీకి చెందినవారైనప్పటికి వారి సామాన్య హక్కులకు భంగంరాకుండా చూడ వలసిఉంటుంది. వారిహక్కులు సామాన్యమైనవి కావు. శాసనసభ్యుల హాస్టల్‌కు చుట్టూ ఉన్నటువంటి పోలీసుకాపలాలు అదీ చూస్తే ఇది పోలీసురాజ్యమో ఏమో అర్థంకాకుండా ఉంది. శాసనసభవారి యొక్క గౌరవమర్యాదలు, హక్కులు, ఇంగ్లండులోను, అక్కడ హౌస్ ఆఫ్ కామన్సులో మెంబర్సుకు ఉన్నటువంటి హక్కులు ఏవో అవిఅన్నీ మనకు ఖచ్చితంగా ఉండాలి. అట్టిహక్కులన్నీకూడా శాసనసభ్యులందరికి పార్టీలతో నిమిత్తంలేకుండా ఉండాలి. అటువంటి హక్కుల రక్షణకోసం శ్రీ పసల సూర్యచంద్రరావుగారు పనిచేస్తారని ఆశిస్తూ నేను వారిని అభినందిస్తున్నాను.

రెండవది—హౌస్ కమిటీ అనేదానికి ఆయన ఎక్స్ అఫీషియోగా ఉంటారు. సాధారణంగా డిఎమ్మెల్యేలు జైళ్ళలో అనుభవిస్తున్నటువంటి పరిస్థితులు మీకు చాలామటుకు చెప్పవలసిఉన్నది. ఈవేళ అక్కడ ఉన్నటు వంటి గదులు అవిచూస్తే సరి అక్కడ ఉండేపరిస్థితులు జ్ఞప్తికివస్తాయి.

24 th November 1953] [Sri K. Krishna Rao]

బహుశా ఆపరిస్థితులన్నీ సంజీవరెడ్డిగార్కి-కూడా తెలిసేఉంటాయి. అంచేత వారుకూడా ఈ విషయంలో గమనించవలసి ఉంటుంది. అసలు ఇది జైలు రాజ్యమో జైలు ప్రభుత్వమో తెలియకుండాఉంది. అసలు వారికి ఆజైలు మెంటాలిటీస్ అన్నీ ఉండిపోయాయి. ప్రతి శాసనసభ్యునకు కొన్నికొన్ని జనరల్ నీడ్స్ ఉంటూంటాయి. ఈ విషయాలను గూర్చి చెప్పడానికి ఈ హౌస్ కమిటీ అనేది ఒకటి ఉందనీ, ఆ హౌస్ కమిటీయొక్క నిర్ణయాలు సిఫార్సులు కేవలం మరచిపోకూడదు. ప్రజలయొక్క గౌరవం శాసన సభ్యులయొక్క గౌరవంమీద ఆధారపడి ఉంట్టుంది. యింతకుముందు సమిష్టిరాష్ట్రంలో, House Committee చేసిన నిర్ణయాలను త్రోసి పుచ్చడంజరిగింది.

ఈ ప్రభుత్వంవారు శాసనసభయొక్క అభిప్రాయాలను చులకనగా చూస్తున్నారనేది తిరిగి ఖండితంగా చెప్పవలసిఉంటుంది. అట్లు చేసినచో మంత్రులయొక్క గౌరవానికికూడా అడ్డు తగులుతుందని చెప్తున్నాను. మంత్రులు, ఎంతవరకు శాసనసభను శాసనసభ్యులను గౌరవించుతారో దానిమీదనే వారు గవర్నమెంటు సెక్రటరీలకు కీలుబొమ్మలవడంకాని లేక వారిని అదుపాజ్ఞలలోవుంచి మంత్రివర్గ విధానాలను, ఆచరణలో పెట్టగల్గి వుండడంకాని అనేదిఆధారపడి వుంటుంది. ఈసభయొక్క సభ్యులయొక్క హక్కుల రక్షణ విషయంలో మనయొక్క స్పీకరు అసెంబ్లీ శాసనసభ్యులకు ఎంతమటుకు గౌరవంఇస్తారో చూడవలసి ఉంటుంది. మాకు ఎక్కువ సౌక ర్యాలు కలుగజేయడంలో మీరు ఫస్టు ప్రయారిటీ ఇవ్వాలని నేను చెపు తున్నాను. సామాన్య మానవుడు ప్రతివాడికి ఉండవలసిన హక్కులు మాకు ఇయ్యడం ద్వారానే ప్రజలకుకూడా అట్టి హక్కులు సంక్రమిస్తాయి. అంచే తేమంటే అన్ని ఫెసిలిటీలు ఉండాలని చెపుతున్నాను. హౌస్ కమిటీలు, శాసనసభ్యుల ఫెసిలిటీల విషయంలోను వాటి విషయంలోను శ్రీ పసల సూర్యచంద్రరావుగారు కచ్చితంగా పనిచేస్తారనిచెప్పి నాకు నమ్మకంవుంది. తరువాత వారు మద్రాసు శాసనసభలో మాట్లాడినటువంటి మాటలుచూచి మేముచాలా ఆనందించాం. తెలుగు తెలిసినటువంటి ప్రతివాడు వారు తెలుగులో మాట్లాడినటువంటి మాటలు కేవలం ముత్యాలలాగున నున్న వని అంగీకరించవలసిన విషయం. అటువంటివ్యక్తి నేడు మనకు డెప్యూటీ స్పీకరు కావడం మన అదృష్టం.

[24 th November 1953

11-45 a. m. * SRI G. NAGABHUSHANAM : Mr. Speaker, Sir, according to the conventions of Parliament I stand here just to congratulate my friend, Sri Suryachandrarao. Sir, I never dreamt that I would have to contest this seat. Because, till yesterday I had no intention of contesting for this seat. Only yesterday at 11 A.M. I was asked to file my nomination papers. Till then, I had not any idea of this. Anyhow what has happened, has happened. Srimathi Kotamma Reddi certainly deserves the place of dignity. Even in the composite State of Madras when she was not made Deputy Speaker, we were most dissatisfied. As a lady she richly deserved the post. Anyhow she has not come here on account of her illness. As ill luck would have it she is laid up with fever in Hyderabad. I do not want to say anything more at this stage. I thank once more the successful candidate and wish him every success.

Sri Vavilala Gopalakrishnayya :— ఉపాధ్యక్షా ! మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. సంజీవరెడ్డిగారు చెప్పినట్లు, ఈ ఉపాధ్యక్షపదవికి స్త్రీలు వుంటే చాలా బాగుండేదేమో. శ్రీ విశ్వనాథంగారు next best అన్నారు. అందువలన స్త్రీగా ఎట్లా వ్యవహరిస్తారు ? స్త్రీమూర్తిలో వుండే ఆ మాతృత్వాన్ని చూపి వారు కోరినట్లు స్త్రీత్వాన్ని పూర్తిచేయవలసిందే. ఆ మాతృత్వంతో పురుషసింహంగా వ్యవహరించండనికోరుతున్నాను.

రెండవది – డెప్యూటీ స్పీకర్లు. ఈ నాడు మన సెంట్రల్ పార్లమెంట్ లో చేసే పద్ధతి చూస్తే చాలా అవకాశాలు. డిప్యూటీ స్పీకరుకు ఇవ్వడం జరుగుతోంది. డెప్యూటీ స్పీకరు అంటే స్పీకరు హాజరుకానిసమయాల్లో ఆయన స్థానంలో వ్యవహరించడంగా మాత్రమే ఉండకూడదు ? సాధారణంగాచాలామంది సమావేశాలకుహాజరుకాకుండా ఎగవేయాలని చూస్తుంటారు. ఒకొక్కప్పుడు అసలు రాకుండాకూడా వుండచ్చు. నేను ముఖ్యంగా చెప్పేది ప్రివిలేజెస్ విషయంలో మనకున్నటువంటివి. అయితే దాన్నిగురించి ఇప్పుడుకాదు. ఈ ప్రివిలేజెస్ విషయంలో మన డెప్యూటీ స్పీకరు తోడ్పడాలి. మనం ఇదివరకటిసంప్రదాయాలు వున్నతమైనవి అమలు జరుపుతూ మన సాంప్రదాయాలను మనం యేర్పరచాలి. ఆంధ్రరాష్ట్రం కోరుతున్నవారికి ఆదర్శప్రాయంగా మనం మన సంప్రదాయాలను తీసుకు వచ్చినప్పుడు ఆంధ్ర శాసనసభ ఆంధ్రచరిత్రకే కాకుండా యావద్భారత

చరిత్రకే ఒక నిజమైన ప్రతిబింబంకాగలదు. డిప్యూటీ స్పీకరు అందుకు కృషిచేస్తారని, స్పీకరు, డిప్యూటీ స్పీకరు ఇద్దరూకూడా కలిసి శాసన సభ్యులయొక్క హక్కుల రక్షణకు తోడ్పడతారని అందుకు హామీగా మీరు వుండగలందులకు కోరుతున్నాను.

Sri Rokkam Lakshminarasimham Dora :- అధ్యక్షా ! నా తరఫున, మా పార్టీతరఫున శ్రీ సూర్యచంద్రరావు గారికి నా అభినందనలు అర్పిస్తున్నాను. ఆయన సహాజ సద్గుణ సంపన్నుడు, సౌశీల్యము గలవాడు. ఆయన ఈ సభకు ఉపాధ్యక్షులుగా ఆపదవికి ఒకక్రొత్త అలంకారము పెట్టగలరని నా అభిప్రాయం. వారు ఎన్నికలో జయము పొంది, ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడడంలో నొక విశేషమున్నది. ప్రభుత్వ పక్షమునుండి విడివడి వచ్చిన అభ్యర్థిని ప్రతిపక్షమువారు బలపరచి నెగ్గించి ప్రభుత్వపక్షమునకు సహాకరించినారు. ఇదేవిధంగా మున్ముందు కూడా ప్రభుత్వానికి ప్రతిపక్షమువారిట్లు సహాకారము చేయుచుందురుగాక. మరొకసారి నా శుభాకాంక్షలను శ్రీ సూర్యచంద్రరావుగారికి తెలియజేస్తూ ఇంతటితో నేను ముగిస్తున్నాను.

* Sri Swarna Vemiah :—అధ్యక్షా ! ఇప్పుడు వుపాధ్యక్షులుగా ఎన్నికైన పసల సూర్యచంద్రరావుగారు మన శాసనసభకు — మద్రాసులో చూచినట్లయితే మామూలుగా రాత్రి పగలుకూడా మన శాసన సభాసమావేశములు జరిగాయి. అదే విధంగా ఇక్కడకూడా జరుగుతాయని భావించవచ్చు. దానికిగాను పగటికాలంలో సూర్యుడుగానూ, రాత్రి చంద్రుడుగానూ వుండి మనహక్కులు కాపాడి తమ బాధ్యతలు నెరవేరస్తానని నమ్ముచున్నాను. వారికి నా తరఫున షెడ్యూల్డుజాతుల తరఫున అభివందనలు తెలియజేస్తున్నాను.

Sri Pragada Kotiah:—ఈ సభకు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పసల సూర్యచంద్రరావు గార్కి నా గాఢమైన అభినందనలు తెలియజేస్తున్నాను. సభలో ఏపరిస్థితులవల్లగాని, మొత్తంమీద ఈ శాసన సభలోయున్న అత్యధికుల ఆదరణాభిమానాలు సంపాదించి, ఉపాధ్యక్ష పదవి నలంకరించిన సూర్యచంద్రరావుగారు, తనకు ఓటుచేసినవారిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా, యావత్సభలోయున్న శాసనసభ్యుల హక్కులను కాపాడడానికి తమకు సహజంగా చాలా కొద్ది అవకాశాలే

[Sri Pragada Kotiah] [24 th Noveber 1953]

లభించుతాయి---అటువంటికాలంలో శాసనసభ్యుల హక్కులుకాపాడుటకు ఆయన పూర్తిగా కృషిచేస్తారని, ఆయనవల్ల మన అధ్యక్షులుగాయున్న వెంకటరామయ్యగారికి ఆయనవిధుల నిర్వహణలో సహకార, సహాయ ములు లభింపగలవని ఆసిస్తున్నాను.

Sri P. Suryachandra Rao :— గౌరవనీయులగు సోదర శాసనసభ్యులు నాకు ఈ అభినందనలు సమర్పించడంలో మిత్రులు నన్ను ఏదో కళావంతుడననీ, వక్తృత్వములో చాలా సహజ పాండితీగరిమ యున్నదనీ, కొందరు నేను ఏదో అభినయపూర్వకంగా సభను రంజింప జేయగలననీ, అదేవిధంగా అనేకమైనటువంటి విశేషణములు క్రోడీ కరించి అభినందనలు నాకు అందజేశారు. ఒకటిమాత్రం నేను సోదర సభ్యులకు నమ్మకం కల్గించగలనని అభిప్రాయపడుతున్నాను. ఏమంటే ఏ ఆవేశసమయంలో కూడా dance మాత్రంచేయను. (నవ్వు). శాసనసభా సాంప్రదాయాలను పురస్కరించుకొనే నా ఈ ఉపఅధ్యక్ష ఎన్నికైన ఈపద విలో---ఉప అంటే పైన అనేఅర్థంకూడా ఉన్నది. పార్టీరాజకీయాలన్నిటికి పైనఉన్నాననేటటువంటి విషయంకూడా మనస్సులో పెట్టుకొనిమాత్రం వాటినిపాటిస్తానని మిమ్ములను నమ్మించగలనని అనుకుంటున్నాను. మిత్రులు చాలామంది ఉపాధ్యక్షునికి ఏవేవో గురుతరమైన బాధ్యతలున్నాయని చెప్పారు. లోగడ నా అనుభవాన్ని పురస్కరించుకొని ఇన్ని గురుతరమైన బాధ్యతలున్నవని నేననుకోలేదు. (నవ్వు) ఎందుచేతనంటే అప్పుడునాకు ఈ రాజకీయ పరిజ్ఞానం, ఇప్పుడున్నంత అనుభవంలేదు. ఎప్పుడూ ఏ ఒక స్త్రీయో ఈపదవిలో యుండుటవల్ల—అటువంటి స్త్రీలనే ఈ పదవికి జొప్పించవలయుననే కాంక్ష ప్రభుత్వపక్షానికే వుండటంవల్ల---అంత పురుష సింహాలుగా వ్యవహరించగల అగత్యం, సామర్థ్యం దీనికి వుండాలని నేను భ్రమించలేదు. కులతత్వంతో, వర్గకాంక్షలతో కూడిన సమర్థతతో కాకుండా ఏదో సాత్విక లక్షణములను సంతుష్టపరచివ్యక్తపరచే సిల్కుచాల్చీ వేసుకుని ఈ సభావేదికమీద కూర్చోవాలనే కాంక్షగాని, గురుతరమైన, అగమ్య మైనబాధ్యత ఇందులో యున్నదని నేను అనుకోలేదు. మీ రందరు చెబు తూయుంటే ఖంగారుగా యుంది. (నవ్వు)కూడా. ఏది ఎట్లాయున్నప్పటికి ఒకబాధ్యతను సాంప్రదాయసిద్ధంగా పేజిక్కించుకొని నిర్వహించవలసిన బాధ్యతను బుద్ధిమంతులు, యోధానయోధులు, లక్షలాది ప్రజలచేత ఎన్నికోబడి ఈ సభనలంకరించుచున్న ధీమంతులున్న ఎన్నుకున్నారంటే

24 th November 1953] [Sri P. Surychandra Rao]

దానిని నిర్వహించే బాధ్యత కలదనిగాని, నిర్వహించగలిగేసామర్థ్యం సంపాదించుకొనే కాంక్ష, నిర్వహించగల నమ్మకంతో వుంటాననే విషయంలో సంశయంవుండదు. తప్పకుండా నిర్వహిస్తాను. ఆ అపనమ్మకంమాత్రం మీకు వుండకూడదని, వుంచుకోవద్దని, ఒకవేళ అటువంటి అపనమ్మకం మీ మనస్సులోయున్నా వుంచుకోవద్దనీ ఇంకొకపర్యాయం మనవిచేస్తున్నాను. ఇంకొకవిచారంకూడా వున్నది. ఆ విషయమైకొంచెం humiliationకూడా feel అవుతున్నాను. ప్రభుత్వపక్షంచే సూచింపబడిన సోదరీమణి ఈవేళ సభకువచ్చి ప్రమాణస్వీకారం చేసియుంటే ఈ బాధ్యత ఈ అభినందనాలు నాకు తప్పియుండేవి అనే విషయం గుర్తించాను. (నవ్వు, కరతాళధ్వనులు) బహుశా తప్పకపోవునేమోకూడా చెప్పలేను (నవ్వు, కరతాళధ్వనులు) ఏది ఏమైనా ఆడవారికివుండే ఆకర్షణ నాలోలేకపోయినా; అవసరమైతే నేను ఆడదానివలె వేషం వేసుకుంటాను. (నవ్వు) నా చిన్నతనంలో నాటకరంగం మీద నటించిన అలవాటు మరవలేదు. (నవ్వు, కరతాళధ్వనులు) నేను కేవలం ఆడదానివలె వుండవలెనంటే ఆ మాతృత్వ సాంప్రదాయ మాధుర్యమును కూడా పాటిస్తాను. నన్ను ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకొన్నందుకు వివిధ పక్షాల సభ్యులకు మరొకపరి నాకృతజ్ఞతా నమస్కృతులు.

The House then adjourned to meet again at 10 A. M. on Thursday, the 26th November. 1953.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.

ORDINANCE - *The Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953, (Madras Ordinance No. 1 of 1953).

* Laid on the table of the House on 23—11—1953 under sub-clause (a) of clause (2) of Article 213 of the Constitution.

G. V. CHOWDARY,
*Secretary to the Assembly.*

# APPENDIX

SPECIAL ADDRESS BY THE GOVERNOR, HIS EXCELLENCY SHRI CHANDULAL MADHAVLAL TRIVEDI, UNDER ARTICLE 176 (1) OF THE CONSTITUTION OF INDIA TO THE MEMBERS OF THE ANDHRA LEGISLATIVE ASSEMBLY AT THE ASSEMBLY CHAMBER, KURNOOL, at 5 P. M. on TUESDAY 24th NOVEMBER 1953.

Tuesday, 24th November 1953.

---

**HIS EXCELLENCY THE GOVERNOR'S ADDRESS.**

---

His Excellency on arrival was received at the entrance to the Legislative Assembly Building by the Speaker (the Hon. Sri N. Venkatramaiah), the Deputy Speaker (Sri P. Suryachandra Rao) and the Secretary to the State Legislature.

His Excellency and the Speaker were led in a procession by the Military Secretary to the Governor and the Secretary to the Legislature and conducted to the dais.

The arrival of His Excellency the Governor was announced by the Deputy Secretary to the Members who stood up as His Excellency entered the Chamber. The Mem bers sat down after the Governor took his seat on the dais. The Hon. Speaker sat on the left side of His Excellency.

His Excellency then delivered the following Address:—

*Hon'ble Members of the Legislative Assembly,*

This is the first session of the Legislative Assembly of our new State as constituted in accordance with the Constitution of the Republic of India and the Andhra State Act, 1953 and I congratulate you heartily on being members of this historic Assembly. On this auspicious occasion, I also extend to you cordial welcome and warm good wishes. After about forty years of strenuous endeavour, culminating in the supreme self-sacrifice of the late lamented Sri Potti Sree Ramulu you have achieved the Andhra State and it was inaugurated on 1st October 1953, by our beloved

24 th November 1953]

Prime Minister amidst unprecedented enthusiasm, with a most distinguished company of visitors present at its inception. I consider it a great privilege to be called upon to serve Andhra as its first Governor and I am fully confident that together we will march forward to make the infant State the complete success it is bound to be, thus justifying the hopes of its supporters and falsifying the forebodings of gloomy prophets.

2. My Government assumed office on 1st October 1953 and though we are all rapidly settling down my address cannot be as comprehensive as it would have been, had we not begun all anew but there will be opportunities very soon to go into greater detail at the time of discussion of the budgets.

3. It is a most happy augury that on the advent of our new State seasonal conditions have been propitious almost throughout the State. The prospects of a good harvest were, however, to an extent marred by the unprecedented floods in the Godavari river and excessive rains in some districts. Happily, loss of life had not occurred on any large scale. Compassionate gratuity was granted to surviving dependents of those victims who unfortunately lost their lives in the floods. Hut-dwellers were granted monetary relief to enable them to rebuild their huts. Loans have been granted to the middle class families to reconstruct their houses damaged by the floods. Relief is being granted by sanctioning takkavi loans for purchase of seed and manure and remission of land revenue will be granted wherever necessary. Financial assistance was also extended to fishermen and handloom weavers who lost their equipment. Flood banks, irrigation channels and highways which were damaged or disrupted have been repaired. The situation in both the East and West Godavari districts has come more or less to normal, but the rehabilitation work is being continued, wherever necessary. Several non-official organizations participated in relief and rehabilitation work. To their ungruding services must be attributed in no small measure the speedy relief of the distress caused in the flood areas, and I take this opportunity of expressing our deep appreciation of their invaluable services. In many areas the people themselves by their own efforts prevented greater damage and such example of self-help cannot go unnoticed.

[24 th November 1953

and unhonoured. We admire also several acts of unreported heroism and great fortitude shown by the victims of this flood damage.

4. In pursuance of the all-India policy for increasing food production, my Government have been implementing the various intensive cultivation schemes in the State with the co-operation and assistance of the Government of India.

With its resources yet only partially exploited and utilized, the Andhra State even now occupies an important place in the food economy of our country. The change-over from its position as part of a deficit State to a surplus State has entailed obligations on the one hand of making available our surplus for the use of the deficit States and on the other hand of ensuring to our farmers greater freedom of movement and trade in rice and to our consumers adequate supplies at reasonable prices. My Government have accordingly formulated proposals for a new Food policy and the proposals are under consideration of the Government of India.

5. Following the division of the Composite State a tentative break up of the Five-Year-Plan for the Andhra area had been prepared. This is of the order of about Rs. 51 crores out of a total of about 140 crores for the Composite Madras State. The Government are now engaged in a re-examination of the plan in the light of the needs and resources of the new State and expect to finalize the plan for Andhra shortly in consultation with the Planning Commission.

It is very essential to have a proper geophysical survey of the Andhra area in order to assess accurately its mineral resources. This matter has been taken up with the Government of India, and it is hoped that concrete steps will follow.

My Government are much concerned over the continued distress amongst handloom weavers. They have strongly supported the suggestion that bordered dhoties also should be completely reserved for handlooms as the restriction of production of dhoties by mills to 60 per cent of their average

24 th November 1953]

production in 1951–52 has not brought appreciable relief to the handloom industry and they have also addressed the Government of India to reduce the price of yarn supplied to handloom weavers to the level of that supplied to Composite Mills. They have ordered the opening or continuance of gruel centres in places where there are concentrations of weavers in distress. Steps are being taken to obtain Andhra's share in the Cess Fund amount of Rs. 125 lakhs allocated to the Composite Madras State, and the share will be utilized urgently on measures calculated to benefit this ancient industry. No efforts will be spared by my Government to do everything that lies in their power to help the weavers and their industry.

6. Irrigation and Power projects enjoy the highest priority in the State sector of the Five-Year Plan with a provision of Rs. 2,716 lakhs against a total of Rs. 5,134 lakhs for all development schemes in our State.

My Government have addressed the Planning Commission for the inclusion in Five-Year-Plan not only of several big projects but also of various medium and small-scale projects in our State, so that prosperity may become broad-based. Improvements to the Godavari Flood Bank and the Krishna Regulator scheme which are for maintaining existing works in proper repair and ensuring the continuous production of foodstuffs in the Godavari and Krishna Deltas will be taken up as soon as the approval of Government of India is obtained. Meanwhile my Government are taking all steps to assemble the necessary plant and material.

7. The development of the minor ports of this State shall receive the attention of my Government in order to conserve and promote local industry and commerce.

8. The provision for Electricity Schemes in the Five-year Plan of this State is Rs. 1,720 lakhs as against a total provision of Rs. 5,137 lakhs.

The Machkund Hydro-Electric Scheme is expected to go into operation by the middle of 1955 and bring in Hydro-Electric power to the extent of 24,000 K. W. for the Andhra State.

The Tungabhadra Hydro- Electric Scheme is a subsidiary part of the main irrigation project. This scheme comprisse power development at two places. The agencies that were

[24 th November 1953

executing the works up to 30th September 1953 were the Madras and Hyderabad Governments. Since 1st October 1953 the project has come under the control of the Tungabhadra Board. My Government willl endeavour to see that this scheme also makes as rapid progress as possible.

9. The Requisitioning of Buildings (Andhra Area) Ordinance, 1953, was promulgated by the Governor of the Composite Madras State with the assent of the President of India. Though it came into force in the municipalities of Kurnool and Nandyal on the 1st September 1953 it has not so far been used and is therefore being allowed to lapse.

The Madras Preservation of Private Forests Act, 1949, as amended by the Amendment Act, 1951, will remain in force up to and inclusive of 2nd December 1953. As some more Estates have to be taken over by the Government, my Government are introducing a Bill during the present session to extend the provisions of this Act by another year from 2nd December 1953.

A Bill will be introduced during this session to place on a permanent statutory basis the division of the three apex co-operative institutions of the Composite Madras State, the Madras State Co-operative Bank, the State Land Mortgage Bank and the State Handloom Weavers' Co-operative Society.

As it was doubted whether the Madras Payment of Salaries and Removal of Disqualifications Act, 1951, could be adapted, an Ordinance was issued with provisions similar to those in the said Act. It is proposed to replace the Ordinance (Andhra Ordinance No. 1 of 1953) by an Act of the Legislature. A Bill will be introduced to this effect in the present session.

Under section 54 of the Andhra State Act, 1953, my Government have power to adapt all laws in force in the Composite State of Madras immediately before the 1st October 1953 and falling within the State and Concurrence Lists, for the purpose of facilitating their application in relation to the State of Andhra. In pursuance of this provision, the Andhra Adaptation of Laws Order, 1953, containing the general adaptations of those laws and the special adaptations of Madras Acts up to the end of the year 1918 has been issued. The examination of the remaining laws is under the consideration of the Government.

24th November 1953]

10. In pursuance of the policy of seperation of the Judiciary from the Executive my Government have decided to extend the scheme to one more district for the present.

11. Hon. Members, I myself have recently toured the flood-affected areas and am gradually touring other areas of the State to acquaint myself first-hand with local conditions. During my tours I noticed tremendous enthusiasm and affection for our new State. I noticed also a great urge among the people for improvement in all directions, social, cultural, economic and other. The spirit of self-help and a keen desire for public service were also in evidence. This is a happy augury for the future, and it only remains for us all to harness all this enthusiasm, all this affection and all these good forces for constructive endeavour aimed at promoting the well-being of all our people.

12. Hon'ble Members are aware of the conditions under which we had to migrate from Madras to Kurnool and the brief period in which we had to make the necessary arrangements for the reception of several offices and hundreds of officers in the new Capital. It is only fitting that I should acknowledge today the laborious work and untiring devotion of all our officers in creating working conditions in Kurnool and enabling the Government to function. Leaving behind several offices in Madras is undoubtedly a handicap in co-ordinating the business of Government, but my Government are considering how best and how soon this hiatus can be bridged.

13. I am happy to announce that my Government have decided to move a resolution recommending to the President of India the establishment of a separate High Court for the State of Andhra to take effect from after the summer recess of 1954.

14. Hon. Members of the Legislative Assembly I have done. I would like to take this opportunity of extending my felicitations to the Speaker on his election to the high office. I am sure your debates and discussions in this and future sittings will be conducted in the highest traditions of Parliamentary work and inspired by devotion to the new State. In the great tasks that lie ahead of us, let us all work with single-minded devotion for the attainment of all those objectives we have had in view during the past few

[24th November 1953

decades, make the people of this State happier and more prosperous, thus showing to the rest of India and the world outside how a noble people inspired by great ideals can be an example to others.

*Jai Hind.*

His Excellency then left the Chamber accompanied by the Speaker, all the members standing.

The Members of the Assembly then dispersed.